RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com  అక్షరనిజం నగరనిజం  తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 43 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 6 మంగళవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం



హైదరాబాద్ / నగరనిజం : రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి ఇప్పటికే టెండర్లు ఆహ్వానించిన నేపథ్యంలో, వీలైనంత త్వరగా ఫైనాన్షియల్, కేబినెట్ ఆమోదం ఇవ్వాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలను ఏకకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం సహకరించాలని కోరారు.హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్ల నిర్మాణంపై చర్చించారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల అభివృద్ధి అవసరాన్ని ముఖ్యమంత్రి వివరించారు.జాతీయ రహదారి (ఎన్‌హెచ్-765)లోని హైదరాబాద్ - శ్రీశైలం సెక్షన్‌లో మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయాలని సీఎం కోరారు. అలాగే, హైదరాబాద్ - అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ - డిండి - మన్ననూర్, హైదరాబాద్ - మంచిర్యాల గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, ఓఆర్ఆర్ నుంచి మన్నెగూడ వరకు రేడియల్ రోడ్ అభివృద్ధి పనులకు వెంటనే మంజూరు చేయాలని గడ్కరీకి సీఎం విన్నవించారు.ఈ సమావేశంలో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ , ఎంపీలు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ మల్లు రవి , అనిల్ కుమార్ యాదవ్ ,సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , హర్కర వేణుగోపాల్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో శాంతి భద్రతలతోనే ప్రపంచ స్థాయి పెట్టుబడులు : ముఖ్యమంత్రి



హైదరాబాద్ / నగరనిజం :తెలంగాణలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉన్నందువల్లే ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించ గలుగుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. శాంతి భద్రతలున్న ప్రాంతాలే అభివృద్ధి చెందుతాయని, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొనడానికి పోలీసు శాఖ పాత్ర అపూర్వమని పేర్కొన్నారు.దేశ సరిహద్దుల్లో సైనికులు దేశాన్ని కాపాడుతున్నట్లు, రాష్ట్రంలో హోంగార్డు నుంచి డీజీపీ వరకు దాదాపు 90 వేల మంది పోలీసు సిబ్బంది నాలుగు కోట్ల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించారు.విశేష ప్రతిభ కనబరిచిన 22 మంది పోలీసులకు జీ తెలుగు సంస్థ ఆధ్వర్యంలో జీ అవార్డులు-2025ను బహూకరించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీసుల సేవలను ప్రశంసిస్తూ, వారి సమర్పణను గుర్తించారు."పోలీసులు ఎంత నిబద్ధతతో పనిచేసినా విమర్శలు తప్పడం లేదు. ఒక్క శాతం సిబ్బంది నిర్లక్ష్యమే దుబారాగా మారుతుంది. అయినా పోలీసులు రోజుకు 18 గంటలపాటు సేవలు అందిస్తున్నారు. విధుల నిమిత్తం పిల్లల చదువులపై సమయాన్ని వెచ్చించలేకపోతున్నారు. అందుకే యువ భారత్ పోలీస్ స్కూల్‌ను ప్రారంభించాం. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.తెలంగాణ శాంతి భద్రతల పరంగా దేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు. నిత్యవసరాల ధర నియంత్రణ, సైబర్ క్రైమ్‌లో రికవరీ, డ్రగ్స్ నియంత్రణలో తెలంగాణ ముందుందన్నారు. నేరాలు జరగకుండా చూసే బాధ్యతను పోలీసులే భుజాలపై వేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.పోలీసుల సాంకేతిక నైపుణ్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం వెన్ను తడుతున్నదని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఉంటే చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమయస్ఫూర్తితో ముందుకెళ్లాలన్నదే ప్రభుత్వం ఆకాంక్ష అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్త, డీజీపీ జితేందర్, సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, జీ న్యూస్ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.విభిన్న సందర్భాల్లో కృషి చేసిన 22 మంది పోలీసు సిబ్బందికి జీ అవార్డులు-2025 ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రదానం చేశారు.

## బాలికల విద్యావంతులు అయితేనే సమాజంలో మార్పు

- జోగిపేట నర్సింగ్ కాలేజీకి నూతన బస్సు ను అందజేసిన మంత్రి దామోదర రాజా నరసింహా





(నగరనిజం) నగరనిజం రిపోర్టర్ శీను: బాలికలు విద్యావంతులైతేనే సమాజంలో మార్పు వస్తుందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో సి ఎస్ ఆర్ నిధుల నుంచి తోషిబా కంపెనీ ద్వారా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల జోగిపేట్ అందోల్ కు నూతన బస్సును జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో జండా ఊపి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. బస్సులో విద్యార్థులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే, సమాజం ఉన్నతంగా తీర్చిదిద్దాలంటే, సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను రూపుమాపాలంటే బాలికలు అత్యంత విద్యావంతులై ఉండాలన్నారు.నూతన బస్సు ను ప్రారంభించినందుకు విద్యార్థులు దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, తోషిబా కంపెని ప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక మండలంలోని రైతులను పరామర్శించిన ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి



కుకునూరు పల్లి మండలం, మే, 5,(నగర నిజం): మండల కేంద్రంలో నిన్న కురిషినా వడ గండ్ల వర్షానికి పలు గ్రామాలలో, వరిచేను మరియు, మామిడి తోటలు, నష్టపోవడం జరిగింది, ఈ విషయం వెంటనే తెలుసుకొని నష్టపోయిన రైతులను కలిసి పరామర్శించిన , ఉమ్మడి కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించే విధంగా చూస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో, ఏఓ శివరామకృష్ణ,వైస్ చైర్మన్ పర్శరాములు, మండల పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, మాజీ ఎంపీపీ అనసూయ కనకరములు వర్కింగ్ కొయ్యేడ వెంకటేశం , డైరెక్టర్ చుక్క యాదయ్య, ఏ ఈ ఓ, మాజీ సర్పంచ్ నీలా మల్లేశం,సిద్దులు, రామారావు, రైతులు పాల్గొనడం జరిగింది.

## 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

- సమ్మెలో పాల్గొనాలని కార్మికులకు పిలుపు
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్
- మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేత



ఇబ్రహీంపట్నం, మే 5 (నగరనిజం) : కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్స్, అసోసియేషన్ల జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు 2025 మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొనాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ... శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని అన్నారు. కోడ్స్ గనుక అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని, కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం అవుతుందని ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారని అన్నారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని కార్మికుల స్థితిగతులు అన్నింటిని సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని ఆ పిలుపులో మున్సిపల్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్మికులకు పెద్దపీట వేయాలన్నారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా నియమించుకున్న కార్మికులందరికీ పాత కార్మికుల వలె వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, పెరుగుతున్న పట్టణ విస్తరణ కనుగుణంగా సిబ్బందిని నియమించాలని అన్నారు. ఆదివారాలు పండుగ సెలవులు కార్మికులందరికీ వర్తింపజేయాలని కోరారు. పారిశ్రామిక వివాదాల చట్టం - 1947 లోని సెక్షన్ 22 సబ్ సెక్షన్ (1) ని అనుసరించి మున్సిపల్ కమిషనర్ కి సమ్మె నోటీసులు జారీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు సత్యనారాయణ, ఆశీర్వాదం, మాల్యాద్రి, మాధవరెడ్డి, మున్సిపల్ యూనియన్ నాయకులు చెక్క దయానంద్, ప్రవీణ్, సరిత, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

- యాచారం మండల విద్యాధికారి పాండురంగారెడ్డి
- చింతపట్లలో వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం




ఇబ్రహీంపట్నం,మే,5,(నగరనిజం): వేసవి శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎండలో బయట ఎక్కువగా తిరగవద్దు, ఇతర ప్రమాదాలకు గురికావొద్దు అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో ప్రతిరోజూ ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోమవారం శిక్షణా శిబిరాన్ని మండల విద్యాధికారి పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు శిక్షణా తరగతులలో పాల్గొనాలని సూచించారు. వేసవిలో శిక్షణా తరగతులు మంచి జ్ఞానాన్ని నేర్పుతాయన్నారు. ప్రతిరోజూ ఇక్కడ విద్యార్థులకు ఇంగ్లీష్, మ్యాథ్స్, డ్రాయింగ్,స్పోర్ట్, యోగ నేర్పడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా వారికి ప్రతి రోజు అల్పాహారం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం 15 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. మొదటి రోజు విద్యార్థులు చాలా మంది రావడం జరిగిందని, రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ మంది వచ్చి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. చింతపట్లలో క్యాంప్ నిర్వహణకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయులు అంజయ్యను, మహ్మద్ సాబేర్, శ్రీకాంత్, ఆయన తదితరులు అభినందించారు. అనంతరం మండల విద్యాధికారి విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రి అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.అంజయ్య, మనఊరు మనబడి స్థాపకులు, ఫిజికల్ డైరెక్టర్ మహ్మద్ సాబేర్, పి.శ్రీకాంత్, జగన్, రాధాకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేదునూరు మోడల్ స్కూల్,కళాశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

- ప్రిన్సిపల్ విష్ణుప్రియ



కందుకూరు,మే 5(నగర నిజం) :మండలపరిధిలోని నేదునూరు మోడల్ స్కూల్,కళాశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎం పి సి,బైపిసి,సిఈసి,ఎంపిసి గ్రూప్స్ లలో ఆంగ్ల మాధ్యమంలో చేరేందుకు ఈ నెల 5వ తేదీ నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విష్ణుప్రియ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి గ్రూప్లో కేవలం 40 సీట్లు మాత్రమే ఉంటాయని,అర్హత కలిగిన ఇంటర్మీడియట్ విద్యార్థినులకు హాస్టల్ వసతి సౌకర్యం ఉంటుందని ఆమె తెలియజేశారు.ఎంపికైన విద్యార్థుల జాబితాను 26న వెబ్‌సైట్‌లో ఉంచుతామని పేర్కొన్నారు.ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని,జూన్ 2వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఆమె వెల్లడించారు. విద్యార్థులు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.


## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేసిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి



కుకునూరు పల్లి మండలం, మే, 5,(నగర నిజం): మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఉమ్మడి మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి , ఉమ్మడి కొండపాక మండలం ఏఎంసీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి , కుకునూరు పల్లి ఎమ్మార్వో దిలీప్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్, కోల ఉపేందర్ ,ఇండ్ల కనకయ్య, కొంత కరుణాకర్, తూం మహేందర్, రవి ,వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధుకు దళితుల నుండి మూడు నుంచి నాలుగు లక్షలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీసుకొని ఇచ్చిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది

- బిఆర్ఎస్ పార్టీ నాయకులు డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లక్ష రూపాయలు వసూలు చేసిన చరిత్ర మీది
- ధరణితో పేదల భూములు కొల్లగొట్టి, సెటిల్మెంట్ చేసుకుని కోట్లకు పడగెత్తింది బి ఆర్ ఎస్ నాయకులు
- బిఆర్ఎస్ పార్టీ నాయకుల పోలీసు వారికి వసూళ్ల టార్గెట్ పెట్టి వారిని ఒత్తిడికి గురిచేసి వారు సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని చనిపోయేలా చేసింది నిజం కాదా
- కొత్త ప్రభాకర్ రెడ్డి గారి విమర్శలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి
- అవినీతికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ కాదా కొత్త ప్రభాకర్ రెడ్డి
- అర్హులందరికీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని తెలిపారు
- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్
- జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్



అక్బర్ పేట భూంపల్లి మండలం ,మే,5,(నగరనిజం): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ నిన్న కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పైన చేసిన విమర్శలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని దళితులకు దళిత బంధు ఇవ్వడానికి ఒక్కొక్కరి నుండి మూడు నుంచి నాలుగు లక్షలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వసూలు చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ లో ఇల్లు ఇస్తామని స్థానిక నాయకులు ఒక్కొక్కరి దగ్గర లక్ష రూపాయలు వసూలు చేసిన చరిత్ర మీ నాయకులదని తెలిపారు. ధరణి తీసుకువచ్చి పేదల భూములు కొల్లగొట్టి, సెటిల్మెంట్ చేసి కోట్లకు పడగెత్తింది బిఆర్ఎస్ నాయకులని తెలిపారు. పోలీసు వారికి వసూళ్ల టార్గెట్ పెట్టి వారిని ఒత్తిడికి గురిచేసి వారు సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని చనిపోయింది మీ ప్రభుత్వంలో అని మర్చిపోయారా కొత్త ప్రభాకర్ రెడ్డి అని ప్రశ్నించారు. అవినీతి అంటేనే కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ కదా కొత్త ప్రభాకర్ రెడ్డి.ఇందిరమ్మ ఇండ్లు దుబ్బాక నియోజకవర్గం లో మొదటి దశలోనే ఉన్నాయని దానికి మీరు కాంగ్రెస్ పార్టీ నాయకులపై బురద చల్లడం దొంగే దొంగ అన్నట్లు కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యవహారం ఉందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లాలు ఇస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమ పాలన చేస్తుందని తెలిపారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బ్యాగరి నవీన్, సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, బోయిన పరశు రాములు పాల్గొన్నారు

## అంకిరెడ్డి పల్లి గ్రామంలో వడగండ్ల వాన

### ఈదురుగాలులతో పలు రైతుల మామిడి తోటలు తీవ్ర నష్టం



అంకిరెడ్డి పల్లి గ్రామంలో వడగండ్ల వాన ఈదురుగాలులతో అంకిరెడ్డిపల్లి గ్రామంలోని పలు రైతుల మామిడి తోటలు తీవ్ర నష్టం జరిగింది అనేక తోటలలో మామిడికాయలు విపరీతంగా రాలి రైతులు తీవ్ర నష్టాన్ని గురయ్యారు అని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్వేల్ సుదర్శన్ గారు వాపోయారు, గ్రామంలోని అనేక మంది రైతులు వరి కోసి ధాన్యాన్ని కల్లాలలో ఆరబెట్టడం జరిగింది ఆరబెట్టినటువంటి వారి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది తడిసిన ధాన్యాన్ని చూసి రాలిన మామిడికాయలను చూసి రైతులకు మనోధైర్యాన్ని నింపడం జరిగింది. నష్టం జరిగిన పంటలకు నష్ట పరివారం ఇప్పించే ప్రయత్నం చేస్తామని రైతులకు ధైర్యం చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ %ఖువశీ% గారు , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలపల్లి అంజయ్య గారు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్లపల్లి రాజుగారు, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ కరడపల్లి ప్రవీణ్ గారు, రైతులు రేకులపల్లి సాగర్, సన్వాల దేవదానం, చెన్న నితిన్, కరడపల్లి రాఘవరావు, నరసింహ చారి, కాటూరి నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అంకిరెడ్డిపల్లి గ్రామంలోని పలు రైతులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్వేల్ సుదర్శన్



కొండపాక మండలం, మే, 5,(నగర నిజం): అంకిరెడ్డి పల్లి గ్రామంలో నిన్న జరిగిన వడగండ్ల వాన ఈదురుగాలులతో గ్రామంలోని పలు రైతుల మామిడి తోటలు తీవ్ర నష్టం జరిగింది. అనేక తోటలలో మామిడికాయలు విపరీతంగా రాలి రైతులు తీవ్ర నష్టాన్ని గురయ్యారు అని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్వేల్ సుదర్శన్ వాపోయారు. గ్రామంలోని అనేక మంది రైతులు వరి కోసి ధాన్యాన్ని కల్లాలలో ఆరబెట్టడం జరిగింది ఆరబెట్టినటువంటి వారి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది తడిసిన ధాన్యాన్ని చూసి రాలిన మామిడికాయలను చూసి రైతులకు మనోధైర్యాన్ని నింపడం జరిగింది. నష్టం జరిగిన పంటలకు నష్ట పరివారం ఇప్పించే ప్రయత్నం చేస్తామని రైతులకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఏఈఓ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలపల్లి అంజయ్య , ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ కరడపల్లి ప్రవీణ్ , రైతులు రేకులపల్లి సాగర్, సన్వాల దేవదానం, చెన్న నితిన్, కరడపల్లి రాఘవరావు, నరసింహ చారి, కాటూరి నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## హరిత సేన ఆధ్వర్యంలో మొక్కలు నాటిన వేలూరు వెంకట్ రెడ్డి



వర్గల్ మండలం, మే, 5,(నగర నిజం): బైలంపూర్ తాజా మాజీ ఎంపీటీసీ దుంబాల లింగరెడ్డి అధ్యరం లో వేలూరు వెంకటరెడ్డి వర్గల్ బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ జన్మదిన సందర్భంగా మొక్క నాటడం జరిగింది. మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి భాధ్యత అని మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించు కోవాలి అన్నారు.ఈ అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట హరితసేన ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావు, గజ్వేల్ హరితసేన ఇంచార్జ్ అనిల్ మొగిలి, మైలారం గ్రామ హరితసేన కోఆర్డినేటర్ బూరుగుపల్లి శ్రీకాంత్, కళ్యాణ్, రాచకొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ అంజయ్యకు మందకృష్ణ మాదిగ పరామర్శ

- గుండెపోటుకు గురై కోరుకుంటున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత ఆర్ఎస్ అంజయ్య
- తొండుపల్లి లోని నివాసంలో స్ట్రెచ్చర్ పై అంజయ్య ని చూడగానే కంటతడి పెట్టిన మందకృష్ణ మాదిగ
- కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మందకృష్ణ




రాజేంద్రనగర్, మే 5(నగరనిజం ప్రతినిధి):ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత రాచమల్ల అంజయ్య ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పరామర్శించారు. గుండెపోటుతో తీవ్రస్వస్థతకు గురైన అంజయ్యను సోమవారం నాడు ఆయన నివాసంలో కలుసుకుని పరామర్శించారు మందకృష్ణ మాదిగ. ఎమ్మార్పీఎస్ నాయకుల బృందంతో కలిసి ఆయన అంజయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి గ్రామానికి చెందిన ఊటుపల్లి మాజీ సర్పంచ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత రాచమల్ల అంజయ్య అలియాస్ ఆర్ఎస్ అంజయ్య ఇటీవల గుండెపోటుతో ఆసుపత్రి పాలయ్యారు. వారం రోజులపాటు హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన రాచమల్ల అంజయ్య.... రెండు రోజుల క్రితం డిశ్చార్జ్ అయ్యారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సోమవారం నాడు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ తో పాటు పలువురు జిల్లా, మండల స్థాయి నేతల బృందంతో కలిసి ఆర్ఎస్ అంజయ్యను పరామర్శించారు. అంజయ్య నివాసానికి వెళ్లిన మందకృష్ణ మాదిగ.... ఎప్పుడూ అందరితో కలివిడిగా హుషారుగా గడిపే రాచమల్ల అంజయ్య గుండెపోటుతో మంచం పట్టడం చూసి ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. ఉబికి వస్తున్న కన్నీళ్లను ఆపుకుంటూనే అంజయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వర్గీకరణ సాధన ఉద్యమం సందర్భంగా ఆర్ఎస్ అంజయ్య తనతో పాటు అరెస్టై జైలు జీవితం గడిపిన రోజులను ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ గుర్తు చేసుకున్నారు. దేవుడి దయతో అంజయ్య త్వరగా కోలుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే మళ్లీ వచ్చి కలుసుకుంటానని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ అంజయ్య ఆరోగ్య పరిస్థితిని గూర్చి ఆయన సోదరుడు బీఆర్ఎస్ సీనియర్ నేత రాచమల్ల సురేష్ తో పాటు అంజయ్య భార్య, పిల్లలను అడిగి తెలుసుకున్నారు మందకృష్ణ మాదిగ.

**రాచమల్ల నర్సింహ మృతి పట్ల మందకృష్ణ మాదిగ సంతాపం**

ఇదిలా ఉండగా నాలుగు రోజుల క్రితం రాచమల్ల అంజయ్య, రాచమల్ల సురేష్ కు స్వయాన సోదరుడైన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాచమల్ల నరసింహ హఠాన్మరణం పట్ల మందకృష్ణ మాదిగ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులకు మందకృష్ణ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ,బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాచమల్ల సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా,మండల స్థాయి నేతలు తొండుపల్లి నరసింహ, రాచమల్ల చిట్టిబాబు, మంగళారం రత్నం, పాల్మాకుల్ అశోక్ (తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు), గణేష్, బాలరాజ్, రాచమల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ల పేరిటా-అమాయక రైతుల నుండి అనధికార వసూళ్లు

- రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన లేని రైతులు నుండి అధిక డబ్బులు వసూలు
- మాకు ఏం సంబంధం లేదు అన్నట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు




మే 5,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర తాహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అవినీతి మయంగా మారింది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ కొందరు డాక్యుమెంట్లు తయారు చేయడంతో పాటు,ప్రతి డాక్యుమెంట్ వెనక అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ అమాయక రైతులను మోసం చేస్తున్నారు.ఈ విషయంపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్టుగా, వ్యవహరించడంపై సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకునే రైతులు ముందుగా మీ సేవ లేదా తమ స్వంత సిటిజన్లో లాగిన్ అయి స్లాట్ ను బుక్ చేసుకోవాల్సి ఉంది.మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకున్నట్లయితే ఆన్లైన్ ఫీజు తో పాటు డాక్యుమెంట్ తయారు చేసినందుకుగాను రూ. 200 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.గ్రామాల ప్రాంతాల రైతులు చదువుకోకపోవడం వల్ల మరియు ఈ రిజిస్ట్రేషన్ విధానంపై అవగాహన లేకపోవడం వల్ల దళారులను ఆశ్రయిస్తున్నారు.దీనిని ఆసరాగా తీసుకున్న కొందరు డాక్యుమెంట్ రైటర్ల పేరిట ఫైలును తయారుచేసి,ఒక్కో డాక్యుమెంట్ మీద రూ. 2000లకు పైగా వసూలు చేస్తున్నారు.దీంతో పాటు ఏమైనా చిన్న ఇబ్బందులు ఉంటే వాటిని అడ్డం పెట్టుకొని అధికారుల పేరిట అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు.ఇవేవీ తెలియని అమాయక రైతులు వీరి బారిన పడి పెద్ద ఎత్తున మోసపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా డాక్యుమెంట్ రైటర్ల పేరిట అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న వారిని గుర్తించి,చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామీణ ప్రాంత రైతులు మోసపోకుండా డాక్యుమెంట్ తయారీని ప్రభుత్వ నిబంధన ప్రకారం మీసేవ ద్వారా తయారు అయ్యే విధంగా చూడడంతో పాటు రైతులను ఈ విషయంలో చైతన్యవంతులగా చేయాలని మోసపోయిన రైతులు,మండల ప్రజలు కోరుతున్నారు.

## టివైఆర్ ఫౌండేషన్ గ్రంథాలయము, విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సమావేశ కార్యక్రమం

### టి వై ఫౌండేషన్ లైబ్రరీ అండ్ నాలెడ్జ్ సెంటర్ టి. రాజు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ,మే,5,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని ప్రెస్ మీట్ ను ఉద్దేశించి ఫౌండేషన్ చెర్మన్ టి రాజు ఈ విధంగా తెలియజేశారు. గత రెండు సంవత్సరాలుగా టి వై ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గంధాలయము, విజ్ఞాన కేంద్రము ఉద్యోగ మరియు హైయర్ స్టడీస్ ఉన్నత చదువులకు కెరియర్ గైడెన్స్ కు చిరునామాగా మారింది ఇది ఒక విజ్ఞాన గది ఇక్కడ మీకు వివిధ రంగాలకు చెందిన సబ్జెక్టులపై ప్రామాణిక గ్రంథాలు, మ్యాగజైన్లు కెరీర్ ఓరియెంటెడ్ పుస్తకాలు, ఏ అభిరుచులు, సామర్థ్యాలు , నైపుణ్యాలు ఉన్న వాళ్లు ఏ రంగాన్ని ఎంచుకోవాలన్న నిపుణులు సూచనలతో కూడిన వ్యాసాలు, వీడిమేలు ఉంటాయి. ఆన్లైన్లో కూడా వివిధ పుస్తకాలను పత్రికలను చదువుకునేందుకు ఆ మేరకు కంప్యూటర్లను ఈ కేంద్రంలో ఎర్పాటు చేయటం జరిగింది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నెలకొల్పిన నాలెడ్జ్ సెంటర్ ఇది. పాఠశాల నుంది యానివర్సిటీ విద్యార్థుల వరకూ ఏ స్థాయి వారు అయిన ఇక్కడికి వచ్చి చదువుకోవచ్చు కొన్ని వేల ఫిజికల్ పుస్తకాలు మరియు ఆన్లైన్ లో అనేక పుస్తకాలు అందుబాటులో వున్నాయి దీనికి సంబంధించి టి వై ఆర్ లైబ్రరీ అండ్ వాలెడ్జ్ సెంటర్. వెబ్సైట్ పూర్తి సమగ్రంగా రూపొందించాం.ఒకటో తరగతి నుండి విదేశీ యానివర్సిటీల వరకూ చదువు కోవడానికి ఉన్న అవకాశాలు మార్గాల గురించి స్కాలర్షిప్లు , ప్రభుత్వ పరంగా లభించి, ఆర్థిక సహాయం, విద్యతో పాటు ఉద్యోగ రంగంలో అవకాశాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేసే ఉద్యోగ నోటిఫికేషన్ ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగ ఉపాధి, అవకాశాలు, ఆయా ఉద్యోగాలను నిర్వహించే పోటీ పరిక్షల ప్రశ్న పత్రాలు ఇంటర్వ్యూ విధానంల పై వివరాలుంటాయి స్టడీ మెటీరియల్ వివిధ పత్రికలు ప్రచురించే కెరీర్ గైడెన్స్ “ ఇక్కడి కంప్యూటర్ స్క్రీన్ పై ఒక్క క్లిక్ తో అందుబాటులో ఉంటుంది

**ఈ సేవలు సదుపాయాలు అన్ని ఉచితం**

టి వై ఆర్ ఫౌండేషన్ విద్యార్థులు యవకులలో చదువేచ్చ కలుపించాలని ఉద్దేశం తో గజ్వేల్ చుట్టుపక్కల గ్రామాలు పట్టనాలిలోని పాఠశాలల్లో మరియు యువజన సంఘలలో ముప్పై ఏడు గంధాలయాలను నిర్మించడం జరిగింది.గజ్వేల్ పట్టణ నది బొడ్డులో టి వై ఆర్ ప్రైడ్ భవనములో సుమారు ఏడు వేల చదరపు ఫీట్ల లైబ్రరి నాలెడ్జ్ . సెంటర్ ను మూడు అంతస్థుల టి వై ఆర్ ఫౌండేషన్ నెల కోలిపి ఉద్యోగార్థులకు ప్రత్యేక కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది గత సంవత్సర కాలంగా ఈ సంస్థ లో శిక్షణ పొందినవాళ్లు వివిధ (ప్రభుత్వ) ఉద్యోగాలు పొంది స్థిరపడినారు ఈ సందర్భంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఇక్కడ సందిధులవుతున్న అనేక మంది ఉద్యోగార్థులచే వారి అనుభవాలు చెప్పడం జరిగింది.

# శంషాబాద్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్
- మహేందర్ రెడ్డి కి నరేందర్ ఘనంగా సన్మానం



రాజేంద్రనగర్, మే 5(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండల అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ కోటా నుండి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలంలో ప్రజల తాగునీటి అవసరాలతో పాటు, మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ఆయన మహేందర్ రెడ్డి ని కోరారు. సోమవారం నాడు హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి నివాసంలో నరేందర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు నరేందర్ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి తో మాట్లాడిన నరేందర్.....శంషాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ కోటా నుండి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిధుల లేమి కారణంగా శంషాబాద్ లోని వివిధ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన లో అవరోధాలు ఏర్పడుతున్నాయని ఆయన మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా ప్రస్తుత వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణ కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నరేందర్ మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్సీ కోటా నుండి నిధులు కేటాయిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించడానికి వీలవుతుందని చెప్పారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి.... తప్పకుండా శంషాబాద్ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నరేందర్ వెంట శంషాబాద్ కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువనేత ప్రశాంత్ రెడ్డి



రాజేంద్రనగర్, మే 5(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరిగాయి. మైలార్ దేవ్ పల్లి లోని ఎమ్మెల్యే నివాసం వద్ద పార్టీ నేతలు, కార్యకర్తల సమక్షంలో ప్రకాష్ గౌడ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన యువ నేత కొడిగంటి ప్రశాంత్ రెడ్డి ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు శాలువా కప్పి పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో ప్రకాష్ గౌడ్ నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా కోడిగంటి ప్రశాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఘనంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

- సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ గులాబీ నేతలు
- సబితా ఇంద్రారెడ్డి చేత కేక్ కట్ చేయించి అభినందనలు తెలిపిన శంషాబాద్ నేతలు ఏనుగు మురళీధర్ రెడ్డి, దిద్యాల జయమ్మ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, మంచర్ల మోహన్ రావు, బూరుకుంట సతీష్





రాజేంద్రనగర్, మే 5(నగరనిజం ప్రతినిధి):మాజీ హెూం మంత్రి, మహేశ్వరం సిట్టింగ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు అభిమానుల కోలాహలం మధ్యన సబితా ఇంద్రారెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మరోవైపు సబితా ఇంద్రారెడ్డికి పలువురు శంషాబాద్ మండల్ గులాబీ పార్టీ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నాడు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు మీర్ పేట లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలకు జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన గులాబీ పార్టీ సీనియర్ నేతలు ఏనుగు మురళీధర్ రెడ్డి, శంషాబాద్ మండల్ గులాబీ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, మల్కారం సహకార బ్యాంకు చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బురుకుంట సతీష్,కే.శంకర్ రెడ్డి, పెద్ద షాపూర్ మాజీ ఎంపిటిసి మహమ్మద్ గౌస్ పాషా, పార్టీ సీనియర్ నేతలుకె చక్రధర్ రెడ్డి,పార్టీ సీనియర్ నేతలు చిన్నగండు రాజేందర్, ఆర్.కే. రమేష్, యుగంధర్ రెడ్డి అలియాస్ చిన్న,రాఘవేందర్ రెడ్డి తదితర నేతలు సోమవారం నాడు మీర్ పేట లోని క్యాంపు కార్యాలయంలో సబితా ఇంద్రారెడ్డిని కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కేక్ కట్ చేయించి అభినందనలు తెలిపా రు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సబితా ఇంద్రారెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

**• కోలాహలంగా క్యాంపు కార్యాలయం**

మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిజన్మదిన వేడుకల నేపథ్యంలో మీర్ పేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కార్యకర్తలతో కోలాహలంగా మారింది. సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలపడానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# తూప్రాన్ తహసిల్దార్‌గా శ్రీనివాస్

- తహసిల్దార్ విజయలక్ష్మి నర్సాపూర్ డి.ఏ.ఓ గా, డిప్యూటీ తహసీల్దార్ ప్రభూ చిన్న శంకరంపేటకు బదిలీ.



మెదక్ బ్యూరో/ నగర నిజం:తూప్రాన్, మే, 5 . తూప్రాన్ మండల తహసిల్దార్ గా టి.శ్రీనివాస్ సోమవారం ఉదయం బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన తహసిల్దార్ విజయలక్ష్మి నర్సాపూర్ డి.ఏ.ఓ గా, డిప్యూటీ తహసీల్దార్ ప్రభూ చిన్న శంకరంపేట కు బదిలీపై వెళ్లారు. కాగా ఇక్కడ డి.టి.బాధ్యతలతోపాటు తహసిల్దార్ బాధ్యతలను శ్రీనివాస్ చూస్తున్నారు. తూప్రాన్ తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ తూప్రాన్ మండలంలోని బ్రాహ్మణపల్లి వెంకటాపూర్ లో వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని మీడియాతో తెలిపారు.గతంలో శ్రీనివాస్ తూప్రాన్ అర్.ఐ 2 గా ఇక్కడ విధులు నిర్వహించిన అనుభవం ఉంది.

# రాయల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్



ఖమ్మం: మే 5, ( నగర నిజం బ్యూరో):తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు వారి నివాసములో మర్యాద పూవాకంగా కలిసి శాలువా కప్పి పూలబూకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జిల్లా విజయ్ కుమార్ మాదిగ నాయకులు జంగం వెంకయ్య పుల్లూరు శ్రీనివాస్ సగ్గుర్తి వంశీ సూరారపు కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అసమర్ధ పాలన సాగిస్తూ రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిని కుదించేస్తున్నసిఎం రేవంత్ రెడ్డి


- ఈ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు
- మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



హైదరాబాద్ మే 5 (నగరనిజం) : కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.10 నుంచి రూ.20 లక్షల మధ్య పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ వాటిని చెల్లించలేదు.తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కాంట్రాక్టర్లు మంత్రులను పట్టుకుని 10 శాతం కమిషన్ ఇస్తున్న దయనీయ పరిస్థితి నెలకొంది. అయినా వారు తమ బిల్లులు పొందలేక గగ్గోలు పెడుతున్నారు.పోలీస్ శాఖ, ఆర్టీసీ ఉద్యోగులు దాచుకున్న తమ డబ్బులు తీసుకోలేని స్థితిలో ఉన్నారని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగులు దాచుకున్న తమ డబ్బులు సహిత్యం రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది.ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు రిటైర్మెంట్ ప్రయోజనాల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నరు.రిటైర్డ్ ఉద్యోగులకు అందవలసిన పెన్షన్లు అందడం లేదు.ఇంత అసమర్థ పాలన సాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కుదించేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు ఎక్కడుంది?వృద్ధాప్య, దివ్యాంగులకు కొత్త పెన్షన్ల విషయం దేవుడెరుగు... రాష్ట్రంలో పాత పెన్షన్లు రద్దు చేయడమే గానీ, కొత్త పెన్షన్లకు దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవడం లేదు.కళ్యాణలక్ష్మి చెక్కులు పెళ్లిపందిరిలో ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు పిల్లలు పుట్టాక కూడా చెక్కులు ఇవ్వని పరిస్థితి.గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసినా, నిజమైన అర్హులకు ఇండ్లు ఇవ్వకుండా, కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది సరికాదు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమిస్తారని ఆయన హెచ్చరించారు..ఇండ్లు కట్టినా, రోడ్లు వేసినా, డ్రైనేజీలు నిర్మించినా, పెన్షన్లు ఇచ్చినా %-% ఇవన్నీ ప్రజల పన్నుల డబ్బులతోనే జరుగుతున్నవి. రాష్ట్ర ప్రభుత్వం తన వ్యక్తిగత జాగీరు లాగా చూపించకూడదు.రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. రైతులు తీవ్ర నష్టంతో కన్నీళ్లు పెడుతున్నరు.ఎండాకాలం పంట కావున.., తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నేడు తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారు విచ్చేసి పలు రహదారులు, ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, మరికొన్ని ప్రారంభోత్సవాలు చేస్తున్నారు.రాష్ట్రంలో కేంద్రం నిధులతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు భూమిపూజలు, ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి ఉదాహరణకు ఉప్పల్ ఫ్లైఓవర్, అంబర్‌పేట్ ఫ్లైఓవర్.కేంద్రం నిధులు కేటాయించిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తవలసిన అవసరం ఉంది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులు పూర్తిచేయాలని సూచిస్తున్నాం.నల్లగొండ రూట్‌లో కొన్నిచోట్ల ఫ్లైఓవర్లు లేకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. ఇందుకోసం రూ.260 కోట్లతో కొత్త పనులను కేంద్రం ప్రారంభించనుంది.బాలానగర్ నుండి నర్సాపూర్ వరకు, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఫ్లైఓవర్ల కొరత వల్ల ట్రాఫిక్ తీవ్రంగా ప్రభావితమవుతోంది.అమృత్ నగరాల పేరిట కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోంది.కొంపల్లి ప్రాంతంలో ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదన అందిస్తామన్నారు.హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్‌లు తగ్గడంలో కేంద్ర మంత్రి గడ్కరీ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వమే ప్రధాన కారణం. జాతీయ రహదారులు, ఫ్లైఓవర్లకు వేల కోట్లు కేటాయించాయి.ఆరంఘూర్ చౌరస్తా, ఉప్పల్ ఫ్లైఓవర్, విజయవాడ రూట్ హైవే అభివృద్ధి కేంద్రంతోనే సాధ్యమైంది.హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను మరింత తగ్గించేందుకు కేంద్రాన్ని మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతామనీ చెప్పారు.శామీర్‌పేట్ నుండి కరీంనగర్ వైపు హైవేను నేషనల్ హైవేగా మారుస్తే ప్రయోజనకరమవుతుంది. దీనిపై కేంద్రానికి నివేదిస్తం.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోంది. ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు.1935లో బ్రిటిష్ పాలనలో మొదటిసారిగా కులగణన జరిగింది. అప్పటి నుండి ఇప్పటిదాకా 90 సంవత్సరాలు గడిచాయి.నెహ్రూ, రాజీవ్ గాంధీ వంటి కాంగ్రెస్ ప్రధానులు రిజర్వేషన్ల వల్ల మెరిట్ తగ్గిపోతుందని, నైపుణ్యం పడిపోతుందని నిర్లక్ష్యం చేశారు. వారు ఎప్పుడూ అణగారిన వర్గాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు.రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతున్నా, అదే రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ గారిని ఓడించిన పార్టీ కాంగ్రెస్‌నే.బీసీ జనాభా రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్నా, కాంగ్రెస్ ఇటీవల చేసిన కులగణనలో వారి సంఖ్యను తక్కువగా చూపించి అన్యాయం చేసింది.దేశానికి ఓబీసీని ప్రధానమంత్రిగా అందించిన ఘనత బీజేపీకే చెందిందన్నారు.మోదీ గారి కేబినెట్‌లో 27 మంది ఓబీసీ మంత్రులు, 12 మంది దళిత మంత్రులు, 8 మంది గిరిజన మంత్రులు, 5 మంది మైనారిటీ మంత్రులు ఉన్నారు. 60 శాతం పైగా బడుగు బలహీన వర్గాలకే అధికార బాధ్యతలు అప్పగించారు.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో మోదీ ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థులు, రైతులు, పేదల పట్ల ప్రయారిటీ లేదు. వారికి ముఖ్యమైనది కేవలం పేపర్లలో అడ్వర్టైజ్‌మెంట్‌లే.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఆరోగ్యశ్రీ బకాయిలు, సఫాయి కార్మికుల జీతాలు, కాంట్రాక్టర్ల బిల్లులు %-% ఇవన్నీ చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని,.రెసిడెన్షియల్ స్కూళ్లను కిరాయికి తీసుకుని నడుపుతూ, వాటికీ కిరాయిలు చెల్లించని దౌర్భాగ్య స్థితి నెలకొందన్నారు.

# హైదరాబాద్‌లో ఇంకుడుగుంటల నిర్మాణంపై అధికారుల నిర్లక్ష్యం

- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అసహనం



హైదరాబాద్, మే 5 (నగరనిజం న్యూస్ ) హైదరాబాద్, నగరంలో వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేసే ఇంకుడుగుంటల నిర్మాణంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య తీవ్రంగా విమర్శించారు . వర్షాలు ముంచుకొస్తున్న తరుణంలో నగరంలో భూగర్భ జలాలను పెంచే ఈ గుంటలు ఎంతో ముఖ్యమైనా అధికారులు పట్టించుకోవడం లేదని అయన ఆందోళన వ్యక్తం చేశారు .హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (%ఎవీబొూడూదీ%) ఇటీవల నిర్వహించిన సర్వేలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెల్లడయ్యాయి. 300 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణం కలిగిన 42,000 భవనాలలో ఇంకా 17,000 భవనాలలో ఇంకుడుగుంటలు నిర్మించలేదని తేలడం అత్యంత బాధాకరమన్నారు. ఇంకుడుగుంటలు నిర్మించని వారికి జనవరి 1, 2025 నుండి వాటర్ ట్యాంకర్ సేవలపై డబుల్ ఛార్జీలు విధిస్తామని అధికారులు హెచ్చరించినా, ఆచరణలో ఆ చర్యలు కనిపించడం లేదని రంగయ్య వాపోయారు. టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీ దేవేందర్ కొత్త నిర్మాణదారులకు నోటీసులు జారీ చేస్తున్నామని చెబుతున్నారని, పాత భవనాల ఇంకుడు గుంతల విషయంలో తీసుకుంటున్న చర్యలు అంతంతమాత్రంగానే ఉన్నాయని రంగయ్య పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (%+ఎవీజ%) కమిషనర్ ఈ విషయంపై తక్షణమే దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం వల్ల భూగర్భ జలాల స్థాయి గణనీయంగా పెరుగుతుందని, ఇది నగరానికి దీర్ఘకాలికంగా ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.వర్షాకాలం సమీపిస్తున్నందున, హైదరాబాద్ నగరంలో నీటి కొరతను నివారించడానికి ఈ ఇంకుడుగుంటల నిర్మాణం అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. అవసరం అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంపై అధికారులను ప్రత్యక్షంగా ఆదేశించాలని రంగయ్య కోరారు.

# పగిళ్ళ.లింగయ్య కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,



ఖమ్మం: మే 5, ( నగర నిజం బ్యూరో ): ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం , పాలేరు నందు పగిళ్ళ.లింగయ్య ఇటీవల క్యాన్సర్ కు గురై ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ మృతిచెందారు కరుడు గట్టిన కాంగ్రెస్ వాది మృతి చెందిన విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే పాలేరు లోని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 75 కేజీ ల బియ్యం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు కూసుమంచి మండల నాయకులు బానోత్.నాగేశ్వర రావు బెల్లంకొండ.కిరణ్ తైదాల.వీరస్వామి సురభి నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు మునావత్.బిక్షం గ్రామ కాంగ్రెస్ నాయకులు బత్తుల.ఉప్పయ్య,బాధవత్.బాసు,దోమల వెంకటేశ్వర్లు, పగిళ్ళ ఉపేందర్ యడవల్లి కమలాకర్ యువత మేలుకో ఆర్గనైజేషన్ సభ్యులు శీలం రామ కృష్ణ నాగార్జున నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## -పిలిస్తే పలికే నేత సబితా ఇంద్రారెడ్డి -

## బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్

- సబితా ఇంద్రారెడ్డికి సత్యనారాయణ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు
- మీర్ పేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితా ఇంద్రారెడ్డిని కలుసుకున్న మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్
- శాలువా కప్పి సబితా ఇంద్రారెడ్డికి ఘన సన్మానం



రాజేంద్రనగర్, మే 5(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలో పిలిస్తే పలికే నేతగా సబితా ఇంద్రారెడ్డి ఎదిగారని శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే గొప్ప వ్యక్తి సబితా ఇంద్రారెడ్డి అని ఆయన కొనియాడారు.మాజీ హోంమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు మీర్ పేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న సత్యనారాయణ గౌడ్.... ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మీర్ పేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ తో పాటు పెద్ద షాపూర్ మాజీ ఎంపీటీసీ (కోఆప్షన్ సభ్యుడు) మహమ్మద్ గౌస్ పాషా తదితర నేతలు మీర్ పేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కేక్ కట్ చేయించి సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, మొహమ్మద్ గౌస్ పాషా. ఈ సందర్భంగా శాలువా కప్పి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్.... పిలిస్తే పలికే నేతగా ఎదిగిన మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కి దేవుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లాలో ప్రజాదరణ పొందిన మహిళా నేతగా సబితా ఇంద్రారెడ్డి ఉన్నత శిఖరాలకు చేరారని సత్యనారాయణ గౌడ్, అభిప్రాయపడ్డారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే వ్యక్తి సబితా ఇంద్రారెడ్డి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బూరుకుంట సతీష్,పార్టీ మండల అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, పార్టీ సీనియర్ నేతలు చక్రధర్ రెడ్డి, చిన్నగండు రాజేందర్, గుంటి చరణ్, కొమ్ము గోపాల్, మహేష్ యాదవ్, లక్ష్మణ్ నాయక్,శ్రీశైలం యాదవ్, కృష్ణ పటేల్, రోళ్ల రమేష్, సాగర్, హనుమంతు ముదిరాజ్,జిల్లా శ్రీను, గిరి, కిషోర్,సాయి, నవీన్, సత్తి,కమ్మ సాయి, ఆనంద్, సిద్దు,వీరేష్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్

- ఆధారాలతో దరఖాస్తు సమర్పించండి
- సమస్యల సత్వర పరిష్కారానికి సహకరించండి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ బ్యూరో : నగర నిజం, 05మే -2025భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా చిల్పిచేడ్ మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం మెదక్ జిల్లా చిలిపి చేడు మండలం రహీం గూడ, రాందాస్ గూడ గ్రామాలలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను చిల్పిచేడ్ మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు.

**● ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ..**

మెదక్ జిల్లాలో భూభారతిలో పైలెట్ ప్రాజెక్టుగా చిలప్ చెడ్ మండలం ఎంపిక కావడం మండల వాసుల అదృష్టం అన్నారు రైతులు యొక్క ప్రతి సమస్య పరిష్కారం కావాలన్నారు.ఎమ్మెల్యే సునీత రెడ్డి మండలంలోని గన్య తాండలో భూ సమస్య బాగుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సదస్సులో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు, సెక్రెటరీ సంజీవులు, డిప్యూటీ తాసిల్దార్ సఫి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూసుమంచిలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం

- ముఖ్యఅతిథులుగా హాజరు కానున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



ఖమ్మం: మే 5, ( నగర నిజం ప్రతినిధి):ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంపై పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈనెల 6వ తేదీన మధ్యాహ్నం 12గంటలకు జరగనుంది. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరవుతారని తెలిపారు. కావున ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీల, ఆత్మకమిటీ సీడీసీ చైర్మన్లు వైస్ చైర్మన్లు డైరెక్టర్లు అందరూ సకాలంలో హాజరుకావాలని దయాకర్ రెడ్డి కోరారు.

## యువ క్రీడ ప్రతిభ గుర్తింపు కోసమే టాలెంట్ పూల్



హైదరాబాద్ మే 5 (నగరనిజం న్యూస్ ) తెలంగాణ క్రీడా అధికార సంస్థ, అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య మరియు అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో "టాలెంట్ ఐడీ వర్క్‌షాప్ 2025" నేడు గచ్చిబౌలి జి.ఎం.సి.బి స్టేడియంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా నుండి ఫుట్‌బాల్ కోచ్‌లు, రెఫరీలు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు మరియు ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.ఫిఫా టాలెంట్ ఐడెంటిఫికేషన్ నిపుణుడు శ్రీ రిచర్డ్ అలెన్ మాట్లాడుతూ, ఫిఫా రూపొందించిన టాలెంట్ డెవలప్‌మెంట్ స్కీమ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లను గుర్తించి అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. టిడిఎస్‌ను ప్రపంచ స్థాయి ప్రతిభా అభివృద్ధి, ఫుట్‌బాల్ సామర్థ్యాన్ని పెంచేందుకు చేపట్టిన ప్రణాళికగా ఆయన పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలోనే పిల్లల్లోని మౌలిక క్రీడా ప్రతిభను గుర్తించి నిపుణులకు పరిచయం చేయడం ద్వారా భవిష్యత్తులో వారికి పెద్ద ఉపయోగమవుతుందని సూచించారు.తెలంగాణ క్రీడా సంస్థ వైస్ చైర్‌పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. సోని బాలాదేవి, మాట్లాడుతూ, ఈ ట్రయల్స్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రతిభావంతులైన పలువురు యువ ఆటగాళ్లను గుర్తించామని, వారి అభివృద్ధికి ప్రత్యేక ప్రతిభా బృందాన్ని ఏర్పాటుచేశామని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభను గుర్తించే టాలెంట్ స్కౌట్స్‌ను కూడా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. దీని ద్వారా ఫిఫా మరియు సహకారంతో రాష్ట్రంలో ఫుట్‌బాల్‌ను దీర్ఘకాలిక ప్రణాళికగా అభివృద్ధి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రక్ష పన్వార్ స్కౌటింగ్ మేనేజర్ గెడ్ రోడీ హై పర్ఫార్మెన్స్ నిపుణుడు, ప్రణవ్ ప్రవీణ్ ప్రాంతీయ అధిపతి, మధు కన్నం నిర్వాహకుడు, జి.ఎం.సి.బి స్టేడియం, గచ్చిబౌలి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసిన శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్



హైదరాబాద్ మే 5 (నగరనిజం న్యూస్ ): సోమవారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ ఆఫీస్ లో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ప్రజా సమస్యల పైన మరియు సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సమస్యలపైన చర్చించడం జరిగింది అందుక అనిల్ కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ అన్నిటికీ నేనున్నాను అని ధైర్యం ఇచ్చాడు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- రైతులకు అవగాహన సదస్సు.
- పాల్గొన్న వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త డా.. శర్మ



శంకర్ పల్లి మే 05(నగర నిజం)రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - రైతులకు అవగాహన సదస్సు అనే కార్యక్రమం తో రైతులకు అవగాహన కల్పించడం కోసం వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో లక్ష్మరెడ్డి గూడ గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాబోయే వాన కాలంలో పంటలను కాపాడుకోవడం గురించి వాన కాలంలో వచ్చే సమస్యల నుంచి పంటలను ఎలా కాపాడుకోవాలో వివరించడం జరిగింది. అందులో ప్రధానంగా రసాయన ఎరువుల వాడకం తగ్గించి భూసారాన్ని పెంచుకునే విధంగా పచ్చిరొట్టె ఎరువుల వాడకం వాటి ఉపయోగాలు, కూరగాయలలో తెగుళ్ళకు సంబంధించి ట్రైకోడెర్మా విరిడే బయో ఫంగి సైడ్ ఉపయోగాల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మ రెడ్డి గూడ రైతులు, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు డా.. శర్మ , డా.లక్ష్మి, వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్థులు, ఇంచార్జి వ్యవసాయ అధికారి సురేష్ బాబు, ఇంచార్జి ఏ ఈ ఓ మనీషా మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కట్టలు తెంచుకున్న అభిమానం గృహప్రవేశం కార్యక్రమంకు వేళల్లో జనం



(నగర నిజం ) రిపోర్టర్ శ్రీను (అందోల్ )సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం మక్షుద్ గృహప్రవేశం కార్యక్రమం కు భారీ సంఖ్యలో గృహప్రవేశం కు హాజరైన రాయికోడ్ మండలం లోని అన్ని గ్రామాల మిత్రులు మరియు అభిమానులు మక్షుద్ చిన్న తనం నుండి ఎన్నో కష్టాలను సైతం లెక్కచేయకుంట ఒడి దుడుకులను ఎదురుకుంటూ పట్టు బట్టిన విక్రమార్కుడిలా అన్నిటికి ఏదురొడ్డి అందరితో చిరునవ్వుతో పలకరిస్తూ చిన్న పెద్దలకు గౌరవం ఇస్తూ చాలా కష్టాలు పడి ఒక గొప్ప స్థాయికి రావటం అన్నా ఏదైన ఆపద వచ్చింది అంటే తనకు తోచిన సహాయం చేస్తూ ఏ ఒక్క కార్యక్రమం కు అయిన ఇలా చేస్తున్నాం అంటేఆర్థిక సహాయం చేయటం లో అయన మనసు సున్నితమైనది అలాంటి వ్యక్తి మంచిగా ఒకఉన్నత స్థాయికి రావటంతో నిరుపేద యువకులు పెద్దలు సంతోషం వ్యక్తం చేసారు అతను చెప్పిన గృహప్రవేశం కార్యక్రమం కు వేల సంఖ్యలో అభిమానులు యువకులు పెద్దలు తాజా మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్, డీసీఎంసి మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ సిద్దన్న పటేల్,మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు బస్వారాజ్ పటేల్, కాపు విట్టల్ రెడ్డి,మిత్రులు,పతురుసబ్, మాజీ ఎంపీటీసీ పండరి,విట్టల్ రెడ్డి, ప్రవీణ్ పటేల్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, జంగి శ్రీకాంత్,దత్తు, నవీన్, పసియొద్దిన్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు పార్టీలకు అతీతంగా అభిమానులు బందుమిత్రులు భారీగా తరలివచ్చారు ఈయొక్క కార్యక్రమం రాయికోడ్ మండల కేంద్రం లో చూడచక్కగా జరిగింది కార్యక్రమం కు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరు మైనార్టీ యువనాయకుడు మక్షుద్ మియా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## జిల్లా మైనార్టీనాయకుడు రోషన్ సోదరుని విందు కార్యక్రమంకు భారీగా హాజరైన బందు మిత్రులు అభిమానులు



నగర నిజం ఏప్రిల్ 5 .సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మామిడిపల్లి గ్రామంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రోషన్ తమ్ముని విందు కార్యక్రమం కు ముఖ్య అతితీగ నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోలా సంజీవరెడ్డి మాజీ ఎంపీటీసీ మహంకాళి, ఇందూరు సొసైటీ మాజీ చైర్మన్ నజీర్ పటేల్ వివిధ గ్రామాల బంధువులు మిత్రులు వేల సంఖ్యలో పాల్గొని వివిధ జిల్లా ల నాయకులు అభిమానులు భారీగా హాజరై నూతన వరుడు కాజా ను మసీర్వదించి విందు కార్యక్రమంలో పాల్గొనివెళ్యారు ఈయొక్క కార్యక్రమం కు హాజరైన ముక్యంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవ్ రెడ్డి,మాజీ యూత్ అధ్యక్షులు ప్రభాకర్, యూత్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు రఫిక్, రాజు కురమ రాయికోడ్ మండలం లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు రోషన్

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# బిహెచ్‌యల్‌ల నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ



(నగర నిజం ) ఏప్రిల్ 5 రిపోర్టర్ శ్రీను బిహెచ్ఇఎల్ వద్ద నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ ను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండ సురేఖ, ఎంపీలు రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు

- క్యాంపు కార్యాలయం వద్ద ప్రకాష్ గౌడ్ ను భారీ గజమాలతో సన్మానించిన నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, నీరటి తన్వి రాజు ముదిరాజ్, దూడల వెంకటేష్ గౌడ్, దవణాకర్ గౌడ్, మహమ్మద్ జహంగీర్ ఖాన్



రాజేంద్రనగర్, మే 5(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యుడు టీ ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. పార్టీ శ్రేణులు, అభిమానుల కోలాహలం మధ్యన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బర్త్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, నీరటి తన్వి రాజు ముదిరాజ్ (శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి), దూడల వెంకటేష్ గౌడ్ (నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్), శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్ ఖాన్, చిన్న గోల్కొండ సహకార బ్యాంక్ చైర్మన్ దవణాకర్ గౌడ్, పార్టీ ఘాంసిమియా గూడ నేతలు యాదయ్య గౌడ్, మహేందర్ ముదిరాజ్ తదితర నేతలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**• పిలిస్తే పలికే నేత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ - కొడిగంటి చంద్రారెడ్డి**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ప్రజల ఆదరాభిమానాలతో వరుసగా నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రకాష్ గౌడ్ తిరుగులేని నేత అని కొడిగంటి చంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో పిలిస్తే పలికే నేతగా ఎదిగిన ప్రకాష్ గౌడ్... నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడతారని ఆయన కొనియాడారు. ప్రజా నాయకుడిగా ఎదిగిన ప్రకాష్ గౌడ్ కు దేవుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు చంద్రారెడ్డి పేర్కొన్నారు.

# సిఎంఆర్ఫ్ చెక్కుల పంపిణీ చేసిన తంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం: మే 5, ( నగర నిజం బ్యూరో):ఖమ్మం లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం లో క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు బేబీ స్వర్ణ కుమారి ముఖ్య అతిదులుగా పాల్గొని 40 లక్షల విలువ చేసే సి ఎం ఆర్ ఫ్ చెక్కుల పంపిణీ మొత్తం 113 మందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లా రెడ్డి, భూక్యా సురేష్ నాయక్,ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డి ఖమ్మం రూరల్ మండల నాయకులు,అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు వానాకాలం వ్యవసాయంపై అవగాహన

- విత్తనాలు ఎరువులు కొనేటప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలి: వ్యవసాయ అధికారిని అర్చన





మేడ్చల్ మే 5 (నగర నిజం)మేడ్చల్ అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు వచ్చారు. సాగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించడానికి వ్యవసాయ ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వానకాలంలో పంటల సాగుకు సమాయత్తం చేసేందుకు 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించినట్లు మేడ్చల్ మండల వ్యవసాయ అధికారిని అర్చన పత్రిక ప్రకటన ధ్వారా తెలిపారు ఈ కార్యక్రమం మే 5 నుంచి జూన్ 13 వరకు కొనసాగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డబిల్ పూర్, శ్రీరంగవరం గ్రామాలలో శాస్త్రవేత్తల బృందం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు రైతులతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అను కార్యక్రమంతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు యూరియా వాడకాన్ని తగ్గించడం, అవసరం మేరకే రసాయనాల వినియోగంపై అవగాహన కల్పించిన్నట్టు వ్యవసాయ అధికారిని అర్చన తెలిపారు. భూతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, రైతులు విత్తనాలు కొన్నప్పుడు రసీదు తీసుకొని భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు.

# బిజెపి పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా అమడాపురం రణధీర్ గౌడ్




**షాద్నగర్ ప్రతినిధి మే 5 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా అమడాపురం రణధీర్ గౌడ్ ను రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంత్తంగి రాజభూపాల్ గౌడ్ నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆముడపురం రణధీర్ గౌడ్ మాట్లాడుతూ..నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.**

# బీరప్ప స్వామి కామారాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం

- హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య,యాదవ్ జైపాల్ యాదవ్,ఎమ్మెల్సి ఎగ్గే మాలేషం
- పాల్గొన సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ బీఆర్ఎస్ నాయకులు
- ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ



షాద్నగర్ ప్రతినిధి మే 5 నగర నిజం కొత్తూరు మండలం లోని ఎస్బిపల్లి (శేరిగూడ భద్రాయిపల్లి) గ్రామం బీరప్ప ఆలయ ధర్మకర్త మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ఆధ్వర్యంలో బీరప్ప స్వామి కామరాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ప్రత్యేక ఆహ్వాన మేరకు హాజరై బీరప్ప స్వామి కామరాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం పాల్గొన్నారు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్,ఎమ్మెల్సి ఎగ్గే మల్లేశం,మాజీ జడ్పి చైర్మన్ అనితా రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ముఖ్య అతిధులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,కొత్తూరు మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,బీఆర్ఎస్ నాయకులు, కొత్తూరు మున్సిపాలి కౌన్సిలర్స్ మాధారం నర్సిములు గౌడ్,జె అనిత శ్రీనివాస్ గౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, రాజేందర్ గౌడ్, చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొర్లపల్లి అశోక్, చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ విట్టల్, మాజీ సర్పంచులు వడ్డే తులసమ్మ బాలయ్య, జెట్ట కుమార్,వనం బాలరాజు,తీగపూర్ రమేష్, బాలయ్య,గూడూరు సత్తయ్య,గోవింద్ అశోక్,బండి రాజు,మెండే క్రిష్ణ,పెంటనోళ్ల యాదగిరి,కట్న శ్రీశైలం,జూపల్లి శంకర్, చెట్ల నర్సిములు,యుగేందర్,జంగిలి కుమార్,ఈదులపల్లి నర్సిములు,జూపల్లి శంకర్,కడాల శ్రీశైలం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్య నగరానికి క్యూ కట్టిన అందాల భామలు

- శంషాబాద్ విమానాశ్రయంలో అందాల భామల సందడి
- ప్రపంచ దేశాల నుండి భాగ్యనగరానికి క్యూ కట్టిన అందాల భామలు
- శంషాబాద్ విమానాశ్రయంలో సుందరీ మణులకు అధికారుల ఘన స్వాగతం








రాజేంద్రనగర్, మే 5(నగరనిజం ప్రతినిధి):మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం వేదిక కాబోతున్న నేపథ్యంలో ప్రపంచ దేశాలకు చెందిన అందాల భామలు భాగ్యనగరానికి క్యూ కట్టారు. ప్రపంచ దేశాల నుండి సుందరీమణులు ఒక్కొక్కరుగా శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండడంతో వారికి తెలంగాణ పర్యాటకశాఖ అధికారులు అపూర్వ రీతిలో స్వాగతం పలుకుతున్నారు. వివిధ దేశాల నుండి సోమవారం నాడు హైదరాబాద్ చేరుకున్న పలువురు అందాల భామలకు తెలంగాణ పర్యాటక శాఖ అధికారులు తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ రీతిలో ఘనంగా స్వాగతం పలికారు. మరోవైపు అందాల పోటీల కోసం ప్రపంచ సుందరీమణులు భాగ్య నగరానికి తరలివస్తున్న నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. మే 10వ తేదీన హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించబోతున్నారు. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. అందాల పోటీల నిర్వహణను చాలెంజ్ గా తీసుకున్న రేవంత్ రెడ్డి సర్కార్... అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం శంషాబాద్ విమానాశ్రయాన్ని వేదికగా చేసుకొని ప్రపంచ దేశాల నుండి భాగ్యనగరానికి తరలివస్తున్న సుందరీమణులకు తెలంగాణ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో అపూర్వ రీతిలో స్వాగతం పలుకుతున్నారు. మిస్ వరల్డ్ పోటీల నేపథ్యంలో ప్రపంచ దేశాలకు చెందిన సుందరీమణులు భాగ్యనగరానికి తరలివస్తున్న నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.స్థానిక పోలీసులకు తోడు సీఐఎస్ఎఫ్ బలగాలు విమానాశ్రయంలో డేగ కళ్ళతో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. వివిధ దేశాల నుండి సోమవారం నాడు హైదరాబాద్ చేరుకున్న అందాల భామలను భారీ భద్రత మధ్యన ప్రత్యేక బస్సుల ద్వారా హైదరాబాద్ నగరానికి తరలించారు. దీంతో శంషాబాద్ విమానాశ్రయం అందాల భామలతో సందడిగా మారింది.

# అక్రమ నిర్మాణం తొలగించి సర్వీస్ రోడ్డు పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా



చౌటుప్పల్ మే 5 (నగర నిజం) : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ,రూరల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్, కైరంకొండ అశోక్ ల ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని సర్వీస్ రోడ్లు నేటికి పూర్తి కాక పోవడం సర్వీస్ రోడ్డు నిర్మాణం జరగాల్సిన చోట అక్రమ నిర్మాణాలు అయినటువంటి సమాధుల మీద కోట బురుజులను తొలగించాలని డిమాండ్ చేస్తూ భారతీయ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఆయొక్క అక్రమ నిర్మాణానికి అధికారులు పర్మిషన్ ఇచ్చారా ఇస్తే ఏవిధమైన పర్మిషన్ ఇచ్చారు. అడ్డ దారిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఓ వర్గం ఓటు బ్యాంకు కోసం ఫ్లై ఓవర్ నిర్మాణపు ర్యాంపు కొలతలు కూడా మార్చినట్లు తెలిసిందని తెలిపారు. ఈ అక్రమ నిర్మాణం వలన అనేక సార్లు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కావున వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టి ప్రజలకు ఈ యొక్క లక్కారం నుండి చౌటుప్పల బస్టాండ్ కు వచ్చే సర్వీస్ రోడ్డు ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి జె.పి. రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకాన్ని మల్లేష్ యాదవ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, రిక్కల సుధాకర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, మునగాల తిరుపతి రెడ్డి, బాతరాజు సత్యం,ఉడుగు వెంకటేశం గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, దండు భాస్కర్ గౌడ్, కట్ట కృష్ణ, బుడ్డ సురేష్, తడక సురేఖ, నూనె మాధవి, ఉడుగు విజయలక్ష్మి, రేపల్లె స్వప్న, పబ్బు వంశీ,ఇడ్గుల ఐలయ్య యాదవ్, సాగ చంద్ర శేఖర్ రెడ్డి, కడారి ఐలయ్య, వనం దనంజయ్య, కాయితీ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.



మెదక్ బ్యూరో/ నగర నిజం, 05 మే- ,2025సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా డిఆర్ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు ల తో కలిసి అదనపు కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా (56) ఆర్జీలను అదనపు కలెక్టర్ స్వీకరించారు.ధరణి -19, పింఛన్లు -03,ఇందిరమ్మ ఇల్లు-10, ఇతర సమస్యలు 24 మొత్తం 56 దరఖాస్తులు స్వీకరించినైనదని తెలిపారుప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి




మెదక్ బ్యూరో/ నగర నిజం...సిద్దిపేట 05 మే 2025సోమవారం కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెంటర్ లో గన్ని బ్యాగ్ లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషిన్స్, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టి కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్ఫలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతులతో మాట్లాడారు ధాన్యం లోడ్ చెయ్యడం కోసం లారీలు కొరత ఉందని తెలపగా ట్రాన్స్పోర్ట్ కాంటాక్టర్ లతో మాట్లాడి సరిపడినన్ని లారీలు అందుబాటులో ఉంటే విధంగా చూసుకోవాలని అధికారులు ఆదేశించారు.కలెక్టర్ వెంట్ల డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, సెంటర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు

# అజిత్ నగర్‌లో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబించినా రైతు సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల చెన్నారెడ్డి.



మొయినాబాద్,05(నగర నిజం):యువత క్రీడలు ఆడడం వలన శరీర ధారుధ్యనికి ఎంతో దోహాదా పడతాయని రైతు సంఘం అధ్యక్షుడ పట్లోళ్ల చెన్నారెడ్డి అన్నారు. సోమవారము మున్సిపల్ పరిధిలోని అజిత్ నగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ స్వర్గీయ పట్లోళ్ల వెంకట్ రెడ్డి.. మల్లారెడ్డి జ్ఞాపకార్థంగా జిల్లాస్థాయి పి వి ఆర్ క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్ను వెంకట్ రెడ్డి కుమారుడు చేన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఆయామండలాల నుంచి 12 క్రికెట్ జట్టులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సోమవారం అజిత్ నగర్ లో ని క్రికెట్ గ్రౌండ్లో క్రీడలను రైతు సంఘం అధ్యక్షుడు చెన్నారెడ్డి ప్రారంభించారు. మొదటి రోజు సురంగల్ అజిత్ నగర్ గ్రామాలు ఆటలను ఆడారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించినప్పుడే ఆదర్శంగా నిలుస్తారని అన్నారు ప్రస్తుత కాలంలో క్రికెట్ ఆటలు ఎంతో అద్భుతమైనదని ఉన్నారు క్రీడలు ఆడడం వలన శరీర దారిధ్యానికి ఎంతో దోహదపడుతుందని సూచించారు గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీసేందుకు క్రీడల పోటీలు ఎంతో కృషి అవుతాయని అన్నారు. క్రీడలు ఆడే యువకులు గెలుపు ఓటములు సమానంగా తీసుకొని కలిసిమెలిసి ఆడాలని పేర్కొన్నారు క్రీడల పోటీలలో పాల్గొన్న యువకులు స్నేహ సంబంధాలు పొందుతాయని పేర్కొన్నారు పట్లోళ్ల బిందు రెడ్డి. వెంకట్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరిగిందంటే బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్ర రెడ్డి



మొయినాబాద్,05(నగర నిజం):సోమవారం సబితారెడ్డి జన్మదినం సందర్భంగా మొయినాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో వందలాధి మంది కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందారని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎదురు చూస్తున్నారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, నాయకులు నరోత్తంరెడ్డి, జేవంతు, కొత్తపల్లి తిరుపతిరెడ్డి, రవియాదవ్, పి.మల్లేష్యాదవ్, చిన్నా, మాణిక్రెడ్డి, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా లేబర్ కార్యాలయంలో కార్మికుల రక్తం పిలుస్తున్న జలగ



- 8 నెలల నుండి 200 రూపాయలు చొప్పున తీసుకొని 10 ఐడి కార్డులు మంజూరు చేయకపోవడంపై ఆగ్రహం.
- మెదక్ జిల్లాలో లేబర్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో కార్మికులకు అన్యాయం: ప్రజా, బీసీ సంఘాలు.
- త్వరలోనే కలెక్టర్ మంత్రి దృష్టికి కార్మిక శాఖ అధికారులపై ఫిర్యాదు చేస్తాం.

మెదక్ బ్యూరో /నగర నిజం: లేబర్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఐడీ కార్డు ఇచ్చేందుకుగాను అందులో పని చేస్తున్నటువంటి ఉద్యోగి 10 దరఖాస్తులకు దరఖాస్తుకు 200 రూపాయలు చొప్పున తీసుకోవడం జరిగిందని గత ఎనిమిది నెలల నుండి కార్డులు మంజూరు చేయడంలో జాప్యం చేయడం జరుగుతుందని ప్రజావాణి కార్యక్రమంలో లేబర్ కార్యాలయ సిబ్బందితో భవన నిర్మాణ కార్మికులు నిలదీశారు . ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఇలాంటి అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు మీడియాతో వాపోయారు. ఇలాంటి జలగాలను ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని మీడియాతో వాపోయారు.

# సిద్దేశ్వర మందిర్ జయరాబాద్ నందు హనుమాన్ చాలీసా





నగర నిజం రిపోర్టర్ శ్రీను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో పారాయణం లో భాగంగా ఓంకారం గణపతి మంత్రం గౌరీ మంత్రం గురు మంత్రం గాయత్రి మంత్రం మహా మృత్యుంజయ మంత్రం తోపాటు లింగాష్టకం శివ శతనామావళి ద్వాదశ జ్యోతిర్లింగాష్టకం అష్టాదశ పీఠ స్తోత్రం భజన హిందూ ధర్మం పై చర్చ కార్యక్రమం జరుగును కార్యక్రమానికి జిల్లా శివశక్తి అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు మండల శివ శక్తి అధ్యక్షులు వై సంగమేశ్వర్ సలహాదారు నర్సింలు గోరఖ్నాథరావు కౌలాస్ రాజకుమార్ రాములు సార్ నాగరాజ్ బసవరాజ్ స్వామి ఉప్పెన శివకుమార్ ఆందోల్ శ్యామ్ సాయి విగ్నేష్ కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# బీరప్ప స్వామి కామారాతి దేవి ప్రాణ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,





షాద్నగర్ ప్రతినిధి మే 5 నగర నిజం కొత్తూరు మండలంలోని శేరిగూడ భద్రాయపల్లి (ఎస్ బి పల్లి) గ్రామంలో బీరప్ప స్వామి కామ రాతి దేవి ప్రాణ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవం సందర్భంగా బీరప్ప ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఆంబాటి ప్రభాకర్, ఆహ్వానం మేరకు హాజరై బీరప్ప స్వామి కామరాతి దేవి ప్రాణ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరప్ప ఆలయం కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ అతిథులకు కురువ సంప్రదాయం గుంగళ్లతో వీరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహ, సిద్దాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి ,,నందిగామ మాజీ ఎంపీటీసీ లు కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, గూడూరు దయానంద్ గుప్తా, కొత్తూరు యూత్ అధ్యక్షుడు శివ శంకర్ , కురువ సంఘం నాయకులు కడల శ్రీశైలం, ఎమ్మె మహేందర్, అడ్వకేట్ బుడుగు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కన్హా శాంతివనం ఆశ్రమంలో బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించిన కేంద్ర మంత్రి నితిన్ గట్కరి, కిషన్ రెడ్డి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,



షాద్నగర్ ప్రతినిధి మే 5 నగర నిజం నందిగామ మండలం కన్హ గ్రామపంచాయతీలోని శ్రీరామచంద్ర మిషన్ దాజీ నూతనంగా ఏర్పాటు చేసిన బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య. ఈ కార్యక్రమంలో నందిగా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, చేగుర్ ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్, ఎం భాస్కర్ గౌడ్, శ్రీశైలం, రవితేజ, గుండాల సాములయ్య, గుండాల వేణుగోపాల్, చిర్ర నరసింహ, అన్నార నరసింహ గౌడ్, మొగిలిగిద్ద రాఘవేంద్ర గౌడ్, వెంకట్ చారి, దేవేందర్ గౌడ్, గునుగుర్త రాజశేఖర్ కొత్తూరు రాజశేఖర్, విజయ్ భాస్కర్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి మే 5 నగర నిజం నందిగామ మండలం కన్హా శాతివనం లో జరిగిన బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్,పరిశ్రమలు మరియు వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి డి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ను సోమవారం మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ వార్డు నెంబర్ ఎం భాస్కర్ గౌడ్, ఆవుల శివశంకర్, తో కలిసి కలిసి బోకే అందజేసి స్వాగతం పలికారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బండి రమేష్ జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీ వైఎస్ చైర్మన్ ఈట గణేష్ , కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, చేగురు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్,



షాద్నగర్ ప్రతినిధి మే 5 నగర నిజం నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగుడ తాజా మాజీ సర్పంచ్ బండి నీలమ్మ రాజు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండి రమేష్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పీ వైఎస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, చేగురు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, తాజా మాజీ సర్పంచ్ చట్ట కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ బండి మల్లేష్, నర్సప్పగూడ టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నీలటి సురేందర్, మండల కమిటీ సభ్యులు రవి, నరేందర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రైవేట్ ఆస్పత్రిలో దారుణం..

వాట్సప్ ద్వారా వైద్యం.. రెండు ప్రాణాలు బలి !
వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన విజయలక్ష్మి హాస్పిటల్
హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్
గర్భంలోనే కవలలు మృతి.. బంధువుల ఆందోళన








ఇబ్రహీంపట్నం, మే 5 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నంలో వివాదాలకు విజయలక్ష్మీ ఆస్పత్రి కేంద్ర బింధువుగా మారింది. ఇటీవల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి ఓ గర్భిణీ ప్రాణాపాయ ఘటన మరువకముందే మరో ఘటన చోటుచేసుకుంది. ఈ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న ఓ గర్భిణీ ఇద్దరు కవల పిల్లలను కడుపులోనే పోగొట్టుకుంది. ఆస్పత్రి నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని ఆరోపిస్తూ కవలల తల్లిదండ్రులు, బంధువులు సోమవారం ఆస్పత్రి దుట ఆందోళనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రంగంలోకి దిగిన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు ఆస్పత్రిలో జరిగిన ఘటనపై విచారణ జరిపి ఆస్పత్రిని సీజ్‌చేశారు. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి కీర్తి ఐదు నెలల గర్భవతి. గర్భం దాల్చిన నాటినుంచి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని మంచాల రోడ్డులోగల విజయలక్షీ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు చేయించుకుంటోంది. ఆమె గర్భంలో కవలలు ఉండటంతో గర్భసంచికి నెలరోజుల క్రితం కుట్లు వేశారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు తీవ్ర ఇబ్బందితో ఆస్పత్రికి రాగా వైద్యులు అందుబాటులో లేకపోవటంతో స్టాఫ్ నర్సులు గైనకాలజిస్టు అనూషరెడ్డి ఫోన్‌లో తెలిపిన విధంగా నర్సులు మరోమారు కుట్లు వేశారు. ఉదయం 11గంటల వరకు వైద్యురాలు రాకపోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగి, కుట్లు తెగిపోయి గర్భంలో ఉన్న కవలలు మృతిచెందినట్లు గుర్తించారు. గర్భంలోనే కవలలు మృతిచెందినప్పటికీ ఆస్పత్రికి సంబంధించిన రూ.30వేల బిల్లు చెల్లించి వెళ్లిపోవాలని ఆస్పత్రి సిబ్బంది డిమాండ్ చేశారు. వైద్యుల నిర్లక్ష్యం, స్టాఫ్ నర్సుల తెలిసి తెలియని వైద్యంతో గర్భంలోనే కవలలు చనిపోయారని ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకుని బాధితులుకు సర్దిచెప్పారు. అర్హతలేని వైద్యులతో అమాయకపు ప్రజలకు చికిత్సలు చేయించి లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ఆస్పత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**ఆస్పత్రిని సీజ్‌చేసిన జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్‌రావు**

ఐదునెలల గర్భంలోనే ఇద్దరు పిల్లలు మృతిచెందిన సంఘటనపై ఆస్పత్రిలో విచారణ జరిపిన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు ఆస్పత్రిని సీజ్‌చేశారు. ఈ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న పలువురు రోగులను ఇతర ఆస్పత్రులకు రెఫర్‌చేసి తరలించారు. అనంతరం ఆస్పత్రిని సీజ్‌చేశారు. అర్హతలేకుండా వైద్యచికిత్సలు నిర్వహించటం, తీవ్ర ఇబ్బందితో ఆస్పత్రికి వచ్చిన గర్భిణీపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యసిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# కృత్రిమ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి

## డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



ఇబ్రహీంపట్నం, మే 5 ( నగరనిజం ) : కృత్రిమ పద్ధతుల్లో రైతులు వ్యవసాయం చేయాలని టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పేర్కొన్నారు. సోమవారం తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం ప్రధాన కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, హైదరాబాద్ వారు రైతుల కోసం వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య యూనివర్సిటీ అనుబంధ సంస్థ వారి ఏఐఎస్పీ ప్రోగ్రాం ద్వారా ప్రిన్సిపాల్ రజినీకాంత్ రైతులకు ఇచ్చిన సలహాలకు స్పందించారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ... ఇలాంటి అవగాహన సదస్సులు రైతులకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. రైతులు సహజ విధానాలతో వ్యవసాయం చేసేలా అవగాహన పెంచుకోవాలని అన్నారు. రైతులు ఇలాంటి సదస్సులకు హాజరై సందేహాలు అడిగి, వాటి నుంచి పూర్తిగా ఉపయోగం పొందాలని సూచించారు. కార్యక్రమంలో తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్ సంజీవ రెడ్డి, సంఘం సీఈఓ వై. రాందాస్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ పల్లవి, ఏఈఓ రఘుపతి, వ్యవసాయ శాస్త్రవేత్త అరుణశ్రీ, రైతులు లక్ష్మారెడ్డి, బలదేవ్ రెడ్డి, కృష్ణరెడ్డి, శేఖర్ రెడ్డి, కోషిక ఐలయ్య, కుంట గోపాల్ రెడ్డి, ప్రజలు, యూనివర్సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



మల్లాపూర్( మండలం)మే 5(నగర నిజం ) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మల్లాపూర్ మండలానికి చెందిన (6,908,004) 69 లక్షల 8 వేల నాలుగు రూపాయల విలువగల 69 కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు.... మల్లాపూర్ మండలానికి చెందిన(7,60,000) ఏడు లక్షల అరువై వేల రూపాయల విలువగల 20 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఓపెన్ అండర్ 13, 15 టోర్నమెంట్ లో అద్భుతంగా రాణించిన మణికొండ మ్యాచ్ పాయింట్ అకాడమీ క్రీడాకారులు





మణికొండ/ నగర నిజం : తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిజెఆర్ జిహెచ్ఎంసి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి ఓపెన్ అండర్ 13, అండర్ 15 టోర్నమెంట్ లో మణికొండ మ్యాచ్ పాయింట్ కు చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్స్ తమ సత్తా చూపించారు. మే 2 నుండి మే 4 వరకు వరకు జరిగిన ఈ టోర్నమెంట్ లో దాదాపు 400 మందికి పైగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా నాగిరెడ్డి సాహితీ శ్రీ, శౌర్య తేజ్ బొడిగపు జోడి అండర్ 15 మిక్సడ్ డబుల్స్ విభాగంలో గోల్డ్ మెడల్ గెలుపొందారు. వీరు ఫైనల్స్ లో సిద్దార్థ్ సాయి, దివ్య జోడి మీద 15/11,15/09 తో గెలుపొందారు. అలాగే నాగిరెడ్డి సాహితి శ్రీ అండర్ 15 గర్ల్స్ సింగిల్స్ ఫైనల్ లో శృతి చేతిలో 15/13,15/12 తో పోరాడి ఓడిపోయి సిల్వర్ మెడల్ తో సరి పెట్టుకుంది. అలాగే అండర్ 13 బాయ్స్ డబుల్స్ ఫైనల్స్ లో మ్యాచ్ పాయింట్ క్రీడాకారులు జునుగు అభిషేక్, ఆది రుత్విక్ జోడి దీపక్ నాయుడు, చరణ్ తేజ్ ఆకుల జోడి మీద అద్భుతమైన ఆటతో 15/07,15/13 వరుస సెట్ల లో గెలుపొంది గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు.ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న మూడు ఈవెంట్స్ లో మూడు మెడల్స్ సాధించిన మ్యాచ్ పాయింట్ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ డబుల్స్ ప్లేయర్ సుమిత్ రెడ్డి మెడల్స్ సాధించిన వారిని శాలువా కప్పి సత్కరించారు. ట్రోఫీస్ తో పాటు సర్టిఫికెట్, క్యాష్ అవార్డ్ కూడా బహుకరించారు. మ్యాచ్ పాయింట్ అధినేత, హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ మ్యాచ్ పాయింట్ నుండి పాల్గొన్న అందరికి మెడల్స్ రావడం చాలా సంతోషంగా ఉంది అని, దీనికి అంతర్జాతీయ క్రీడాకారులు, కోచ్ జెబిఎస్ విద్యాధర్, బివిఎస్ కె లింగేశ్వర రావు ఇచ్చిన అద్భుతమైన కోచింగ్ వల్లనే సాధ్యం అయిందని తెలిపారు. ప్రొఫెషనల్ గా బ్యాడ్మింటన్ నేర్చుకోవాలంటే మ్యాచ్ పాయింట్ కి రావాలని పిలుపునిచ్చారు.





# వీరశైవ సమాజం సికింద్రాబాద్ సమాజ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ బసవేశ్వర స్వామి జయంతి మహోత్సవాలు



సికింద్రాబాద్/నగర నిజం: సికింద్రాబాద్ రాణిగంజ్ నిరంజనేయ స్వామి పంచమట్ లోని వీరశైవ సమాజం సికింద్రాబాద్ సమాజ అధ్యక్షులు శివశ్రీ మాడపు వీర మల్లేష్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మహాత్మా బసవేశ్వర 892వ జయంతి మహోత్సవ వేడుకలు ఆదివారం నాడు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా సమాజం సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మల్కాజ్గిరి లోని శ్రీ నటరాజ విజయలక్ష్మి ట్రస్ట్ నిర్వాకులు గురు శ్రావ్య మృదుల ఆధ్వర్యంలో విద్యార్థులు, శిష్య బృందం శాస్త్రీయ నాట్య ప్రదర్శన ఎంతో కన్నుల పండుగగా చేశారు. తదనంతరం రేణుకాది పంచాచార్య శివ శ్రీమఠం మహాంతయ్య స్వామి, బసవతత్వ విచారణ శివ శ్రీ మాడపతి విశ్వనాథ స్వామి ఆ మహాత్మా బసవేశ్వర స్వామి యొక్క గొప్పదాన్ని అందరికీ తెలియజేశారు. అనంతరం వీరశైవ లింగాయత్ వయవృద్ధుల దంపతులకు సన్మానం చేశారు. నాట్యకారులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సమాజం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఘనంగా బసవేశ్వర స్వామి జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. బసవేశ్వర స్వామి రచించిన వచనాలు అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆ బసవేశ్వర స్వామి దయ అందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివ శ్రీ బద్రి ఈశ్వరప్ప, కార్యదర్శి శివశ్రీ కోట గుండప్ప, సహాయ కార్యదర్శి శివశ్రీ వేపూరి రాజేశ్వర్, కోశాధికారి శివశ్రీ తంగేడుపల్లి లింగం, లక్మా ప్రభాకర్, మట్టికే గౌరి శంకర్, శ్రీనివాస్, వీరేందర్ పంతులు రమేష్,కళ్యాణి శివకుమార్, జక్క ప్రేమ్ రాజ్, చంద్రశేఖర్, నవీన్ కుమార్, వీరశైవ లింగాయత్ జంగమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, భక్తులు, వివిధ సమాజాల అధ్యక్షులు, కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సిబిల్ స్కోర్ ఉంటేనే.. పథకానికి అర్హులు అనడం

## సరికాదు..! : వెంపటి సైదులు



హైదరాబాద్ (నగరనిజం) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం అమలును సిబిల్ స్కోర్ తో ముడిపె ట్టడం సరికాదని బహుజన స్టూడెంట్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంపటి సైదులు అన్నారు. ఇ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు ఎగ్గొడుతున్న పారిశ్రామికవేత్తలకు.. బడా బాబులకు, కాంట్రాక్టర్లకు బ్యాంకులు, ప్రభుత్వాలు వత్తాసు పలుకుతూ.వాళ్లు అడిగిందే తడువుగా వందల కోట్ల రూపాయలు ఎలాంటి పూచికత్తులు లేకుండా రుణాలు ఇస్తున్నప్పుడు.. బడుగు బలహీన వర్గాల వారికి రుణాలు ఇస్తానికి మాత్రం ప్రభుత్వాలు కొర్రీలు పెట్టడం ఏ మాత్రం సబబు కాదన్నారు. అంతేకాకుండా గతంలో తీసుకున్నటువంటి వ్యక్తిగత రుణాలకు ప్రభుత్వం ఇప్పుడు యువ వికాసం ఇచ్చే రుణాలకు మెలిక పెట్టే ఆలోచనను విరమించుకోవాలని అయన కోరారు.

# పిలిస్తే పలికే నేత సబితా ఇంద్రారెడ్డి

**సబితా ఇంద్రారెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు**

**బీఆర్ఎస్ యువ నాయకుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి**



మొయినాబాద్ మున్సిపాలిటీ మే,05 (నగర నిజం ):రంగారెడ్డి జిల్లాలో పిలిస్తే పలికే నేతగా సబితా ఇంద్రారెడ్డి ఎదిగారని మండల పరిధిలోని బాకారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు కొంత నాగేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే గొప్ప వ్యక్తి సబితా ఇంద్రారెడ్డి అని ఆయన కొనియాడారు.మాజీ హెూంమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డిని.. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ తో పాటు పెద్ద షాపూర్ మాజీ ఎంపీటీసీ (కోఆప్షన్ సభ్యుడు) మహమ్మద్ గౌస్ పాషా తదితర నేతలు మీర్ పేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కేక్ కట్ చేయించి సబితా ఇంద్రారెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిలిస్తే పలికే నేతగా ఎదిగిన మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కి దేవుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లాలో ప్రజాదరణ పొందిన మహిళా నేతగా సబితా ఇంద్రారెడ్డి ఉన్నత శిఖరాలకు చేరారని అభిప్రాయపడ్డారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే వ్యక్తి సబితా ఇంద్రారెడ్డి అని ఆయన కొనియాడారు.

NN NEWS
నగర నిజం

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE